జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తా...





టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో గల గ్రంథాలయాన్ని మున్సి పల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి తో కలిసి సంద ర్శించారు. పాఠకులకు అందుతున్న సౌకర్యా ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం గ్రంథాలయాలలో మెరుగైన వసతులు కల్పిస్తున్నా మని, విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయం విద్యార్థిని, విద్యార్థులు సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు శ్రావణ్, సందీప్, రమాదేవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలారీ నవీన్, కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ ఆలయ నిర్మాణానికి అఘోర యజ్ఞం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని నాయాబాదిలో శిథిలావస్థకు చేరిన నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరు సహకరించాలని,పురాతనమైన ఆలయ నిర్మాణం చేపట్టడానికి అఘోర యజ్ఞం నిర్వహించడం జరిగిందని ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి పేర్కొన్నారు.గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాధిలో గల శిథిలావస్థకు చేరిన నల్ల పోచమ్మ ఆలయం పునర్నిర్మాణానికి గ్రామఅభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు పురాతన ఆలయం తొలగిం చేందుకు అఘోర యజ్ఞం నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ సం దర్భంగా సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ...వీడిసి కమిటీ, యువకుల, గ్రామస్తుల సహకారంతో నల్లపోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని,అలాగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సైతం శాస్త్రోక్తంగా చేపట్టడం జరుగుతుందని దీనికి గ్రామంలోని ప్రతీ ఒక్కరూ ధన, వస్తు రూపేణా సహ కారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ రజితయాదవ్, మాజీసర్పంచ్ ఆకుల మాధవి,వీడిసి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎల్లయ్యయాదవ్, అత్మేల శ్రీనివాస్, కామప్ప, జోగ్గరి మోహన్, మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి, పెర్కిట్ లలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉ న్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, తహశీల్దార్ గజానంద్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## 14,15 తేదీలో అనంతపురంలో మానవ హక్కుల వేదిక మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పిలుపు




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

సహజ వనరులపై బహుజాతి సంస్థలకు కాకుండా ప్రజలకు, అడవి పై ఆదివాసీలకు హక్కు ఉ ండాలని డిమాండ్ చేస్తూ జరిగే మానవ హక్కుల వేదిక పదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది గొర్రెపాటి మాధవరావు పిలుపునిచ్చారు. నగరంలోని ఎల్లమ్మ గుట్టలో మానవ హక్కుల వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 10వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఈ నెల 14న మానవ హక్కుల వేదిక సంస్థగత మహాసభ ఉంటుందని, 15న వివిధ అంశాలపై సెమినార్లు ఉంటాయని అన్నారు. కులగణన ఎందుకు అవసరం అనే అంశంపై ఎస్ఎం సాహు సామాజిక విశ్లేషకులు, బస్తర్ లో మానవ హక్కుల ఉల్లంఘనాలు అనే అంశంపై మాలిని సుబ్రహ్మణ్యం స్వతంత్ర విలేకరి, ఎన్ఈపి 2020 కాషాయకరణ, కార్పొరేటీకరణ అంశం పై వెంకటరమణమూర్తి చరిత్ర విశ్రాంత అధ్యాపకులు వివరిస్తారని తెలిపారు. ఆశ అంతమైతే సమస్త%శీ% కోల్పోతాం అన్న పాలస్తీనా కవి మహమ్మద్ దర్విష్ పిలుపు కొనసాగింపుగా ఆశ నిశ్చయాలతో మానవ హక్కుల వేదిక తన కార్యచరణను ఈ మహాసభల్లో రూపొందించుకోబోతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాల మీద అప్రకటిత నిర్బంధాన్ని కొనసాగిస్తున్నాయని, మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని తిరిగి రచించాలన్న కుటిల ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని, అందులో భాగంగానే లగిచర్ల తదితరుల ఘటనలు జరిగాయని, ప్రజా ఉద్యమాలకు ప్రభుత్వాలు వెనకడుగు వేయాల్సిందేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్యాల రమేష్, జిల్లా కోశాధికారి ఆకుల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు మీనా సహాని, అడ్వకేట్, జి. అన్వేష్, కృష్ణ గోపాలరావు విశ్రాంత న్యాయమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.డీ.ఓ.సీ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అదనపు కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని ఆయా ప్రభుత్వ శాఖల కార్యాల యాలను అదనపు కలెక్టర్ ఎస్. కిరణ్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జిల్లా విద్య, వైద్యారోగ్య, పౌర సరఫరాలు, సహకార, పరిశ్రమలు తదితర శాఖల కార్యాలయాలను సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. వివిధ పనుల కోసం కార్యా లయాలకు వచ్చే ప్రజలతో సామరస్యంగా వ్యవహరిస్తూ సంతృప్తికరంగా సేవలు అందించాలని హితవు పలికారు. కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

## శివాలయం హుండీ లెక్కింపు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో గురువారం దేవాదాయ శాఖ నిజామాబాద్ జిల్లా ఇన్స్పెక్టర్ కమల ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపులో ఒక లక్ష నలభై వేల ఏడువందల తొంబై నాలుగు రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో రాములు, అర్చకులు గణేష్ మహారాజ్, మహేష్ మహారాజ్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా మానసిక వైద్య నిపుణులు డా.రవితేజ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి /రెంజల్





శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సులువైన పద్ధతుల ద్వారా మానసిక ఒత్తిడిని జయించవచ్చని జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ అన్నారు. గురువారం రెంజల్ మండలంలోని నీలా జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ మాట్లాడుతూ... క్రమశిక్షణతో సులువైనపద్ధతుల్లో మానసిక ఒత్తిడిలను జయించడం అభ్యసించడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు.పిల్లల చేత రిలాక్షేషన్ ఎక్సర్సైసులను చేయించారు. అలాగే జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ స్వామీ సులోచన వ్యక్తిగత శారీరక ఆరోగ్యానికి సంబంధించి సులువుగా అర్థం చేసుకుని గుర్తు పెట్టుకునేలా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పైవివరించారు. విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని సూచించారు.అలాగే సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోప సమస్యలున్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు శంకర్,సూర్య ఆరోగ్య సంస్థ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రాజేంద్ర కుమార్ విక్రమ్,రజిత, వినోద్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీరాం నాయక్, ఆనంద్, తదితరులు ఉన్నారు.

# బీసీలను వంచించి టిఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చుకున్నారు

- కవిత బీసీల గురించి మాట్లాడడం హాస్యాస్పదం
- గొర్రెలు, చేప పిల్లల పంపిణీలో విపరీతమైన అవినీతికి పాల్పడిన నీచ చరిత్ర టిఆర్ఎస్ నాయకులది
- తమ పాలనలో ఎంతమంది బీసీలకు రుణాలు మంజూరు చేశారో కవిత సమాధానం చెప్పాలి
- బీసీలపై కపట ప్రేమ చూపించే నటనను కవిత మానుకోవాలి
- కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ బీసీలను విస్మరిస్తుందని కవిత మాట్లాడడం హాస్యాస్పదమని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ భవన్ లో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను వంచించిన పార్టీ బి.ఆర్.ఎస్ మార్చుకున్న టీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. పదేళ్ల పాలనలో రాజకీయంగా ఆర్థికంగా రాష్ట్రంలో బీసీలు వెనుకబడి పోయార ని, కేవలం కొంతమందికి బర్లు, గొర్రెలు, చాప పిల్లల పంపిణీ చేసి బీసీలను ఉద్ధరించామని ప్రగల్బాలు పలికారని తెలిపారు. గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీలలో కూడా విపరీతమైన అవినీతికి పాల్పడిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని ఆయన అన్నారు. అదేవిధంగా బీసీ బందు ప్రకటిస్తామని చెప్పి బీసీలను మోసం చేసిన ఘనత చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని అన్నారు. తమరి పాలనలో వివిధ బీసీ కార్పొరేషన్ల ద్వారా ఎంతమందికి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశారో కవిత సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సం వత్సరం కాలంలోనే బీసీల అభ్యున్నతి కోసం ప్రణాళికలు రచిస్తుందని, మంత్రివర్గంలో బీసీలకు పెద్దపీట వేయడంతో పాటు పార్టీ సంస్థాగత పదవులు బీసీలకు కట్టబెట్టిందని ఆయన వివరించారు. తమరి పార్టీలో మాత్రం కేవలం తమరి కుటుం బానికి, తమరి వర్గానికి చెందిన వారికి మాత్రమే పార్టీ పదవు లు దక్కాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళిత బహుజనల పార్టీ అని, దళిత బహుజనుల అభివృద్ధికి ఎల్లప్పు డూ లబ్దిచేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని అన్నారు. మీలాగా తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత బీసీలను, దళితులను విస్మరించే తత్వం కాంగ్రెస్ పార్టీది కాదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా కులగణన చేసి బీసీల లెక్కలు బయటపెట్టి తద్వారా బీసీలకు రాజకీయ ఆర్థిక స్వావలంబన కల్పించడమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మాత్రం సమగ్ర సర్వే నిర్వహించి బీసీల లెక్కలు బయట పెట్టలేదని ఆయన విమర్శించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణన ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయిస్తుందని అన్నారు. కుల గణన ఆధారంగా బీసీలకు బడ్జెట్లో నిధులను కేటాయిస్తుందని ఆయన అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో అన్ని వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తున్నారని, వివిధ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడమే కాకుండా బీసీ విద్యార్థులకు నూతన సం క్షేమ హాస్టళ్ళ నిర్మాణం తమరి ప్రభుత్వంలో పేరుకుపోయిన పెండింగ్ స్కాలర్షిప్లను సకాలంలో విడుదల చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. అనవసరంగా కవిత బీసీలపై కపట ప్రేమ నటించొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తుటికూరి ప్రీతం, దిగంబర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణ శివారులోని పసుపువాగులో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.పసుపువాగులో మృతదేహం కనిపించినట్లు స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు సుమారు 30 సంవత్సరాల వరకు ఉంటుందని, సిమెంట్ కలర్ జీన్స్ పాయింట్ ,గోధుమ కలర్ షర్ట్ ఉందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా మృతుడిని గుర్తించినట్లయితే బోధన్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సీఐ వెంకటనారాయణ తెలిపారు.

## వినతి పత్రం అందజేసిన చింతకాని మండల ఎమ్మార్పీఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఖమ్మం కలెక్టర్ రేట్ లో వర్గీకరణ అమలు చెయ్యడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్.షమీమ్ అక్తర్ ని కలిసి వినతి పత్రం అందజేసిన చింతకాని మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిర్ర ఉపేందర్ మాదిగ, రవీందర్ మాదిగ, రాంబాబు మాదిగ, పుల్లారావు మాదిగ మధు మాదిగ, హరికృష్ణ మాదిగ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/13/2024 7:22 AM Page 3



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024



# బయ్యారం ఉక్కు - తెలంగాణ హక్కు

- బీజేపీకి తెలంగాణపై ప్రేమ ఉంటే ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి
- బయ్యారం ఉక్కు పరిశ్రమపై కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- 14న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ సగర, వంశరాజుల సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బీజేపీకి తెలంగాణ పట్ల చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తడి తీసుకురావాలని సూచించారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం సాధ్యంకాదని లోక్ సభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన ప్రకటన పట్ల ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, కానీ ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కాబట్టి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు. “బయ్యారం ఉక్కు - తెలంగాణ హక్కు” అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నామని, తెలంగాణ రాష్ట్రం రాకముందే 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తు చేశారు. బయ్యారం ప్రాంతంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని, అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచనని పేర్కొన్నారు. 10 సంవత్సరాలకు పైగా అధికారంలో ఉన్న బిజెపి హామీని అమలు చేయడం లేదని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని చెప్పారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బిజెపి ప్రభుత్వం సాకు చూపిస్తోందని ఆరోపించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్ ను ఛత్తీస్ ఘడ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని తెలిపారు. అందుకే ప్రస్తుత ప్రభుత్వం ఆ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

## బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### మరోసారి అధ్యక్షునిగా భక్తవత్సలం ఢిల్లీ
### “డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం”
### బాపూజీ వచనాలయం అధ్యక్షుడు భక్తవత్సలం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ప్రసిద్ధి చెందిన బాపూజీ వచనాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భక్తవత్సలం వర్గం ఏకపక్షంగా ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన భక్తవత్సలం ఢిల్లీ మాట్లాడుతూ.. బాపూజీ వచనాలయాన్ని డిజిటల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతామని అన్నారు. నగరంలోని బాపూజీ వచనాలయంలో గురువారం ఎన్నికల అధికారి ఎంఎస్ ఆచార్య నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు వేదికగా బాపూజీ వచనాలయాన్ని డిజిటల్‌గా మారుస్తామని అధ్యక్షుడు భక్తవత్సలం అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి పులి జైపాల్, నారాయణ, కార్యదర్శి మీసాల సుధాకర్‌రావు, కోశాధికారి గంగాధర్‌రావు, ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్, బోగ అశోక్, సంయుక్త కార్యదర్శులు సాంబయ్య, దత్తాద్రి, కార్యవర్గ సభ్యులు జి. మహిపాల్ రెడ్డి, సంపత్ కుమార్, అమందు విజయ్, గోవింద్ జవహర్ పాల్గొన్నారు.

## కాకతీయ కళాశాలను ఆకస్మిక తనిఖీ డీఐఈఓ రవికుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్, కార్యాలయ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్లన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లిన విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావితం చూపిస్తాయని, జాగ్రత్తగా ప్రతి అంశాన్ని క్రోడీకరించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు, సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో, సంతకము తప్పిదం దొర్లితే సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, క్షుణ్ణంగా పరిశీలించి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. కళాశాల ఆవరణతో పాటు, తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళిక బద్దంగా బోధన, నిర్వహణ జరగాలని ఆదేశించారు.

## సీనియర్ బేస్ బాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ తొర్లికొండ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్బాల్ పోటీలకు తొర్లికొండ జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ఎం. గంగ మోహన్ తెలిపారు. ఈనెల 11న ఆర్మూర్ లోని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ క్రీడా మైదానంలో జరిగిన సీనియర్ బేస్ బాల్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు దేవుడు నాగరాజు, కళ్లెం నరసింహ పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. దీంతో ఈనెల 13 నుంచి 15 వరకు ఎన్టీఆర్ స్టేడియం మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్ర సీనియర్ బేస్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి ఎం. శ్రీనివాస్ రాష్ట్ర సీనియర్ బేస్ బాల్ పోటీలకు ఎంపికైన దేవుడు నాగరాజు, కళ్లెం నరసింహ లను అభినందించారు. పాఠశాల విద్యార్థులు రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా మిగతా విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని మీకు నచ్చిన క్రీడలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, నరసింహారావు పాల్గొన్నారు.

## రోడ్డు కాదు పక్కా రిజిస్ట్రేషన్ ప్లాట్

### ఎమ్మెల్సీ కవితకు, రామ్ కిషన్ రావుకు ఎటువంటి సంబంధం లేదు
### బిఆర్‌కె అపార్ట్మెంట్ సభ్యులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు
### విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన స్థల యజమాని నగేష్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో ఉన్న ఆర్కే అపార్ట్మెంట్ రోడ్డు వివాదం సంబంధించి స్థలం రిజిస్ట్రేషన్ ప్లాట్ అని జన్నపల్లికి చెందిన స్థల యజమాని కొండూరు నగేష్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ కె ఆర్ అపార్ట్మెంట్ సంబంధించిన వాళ్ళు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని, తన సొంత ఫ్లాట్ లో వాళ్లు రహదారిగా చిత్రీకరిస్తూ అనవసరంగా రాజకీయ రంగు పులుముతున్నారని అన్నారు. వివాదం చేస్తున్న దారిలో అది తన సొంత ఫ్లాట్ అని 219 సర్వేనెంబర్ లో ఉన్న 20035 గజాల ప్లాటు తాను 2018 లోనే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, తన సొంత ఫ్లాట్ అని అపార్ట్మెంట్ వాసులకు ఎటువంటి సంబంధం లేదని, అనవసరంగా తన స్థలం కబ్జా చేయడానికి వారు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కొందరు వ్యక్తులు కావాలని దుర్దేశంతో రాజకీయ రంగు పులుమాలని చూస్తున్నారని, దానిలో భాగంగానే ఎమ్మెల్సీ కవిత, రామ్ కిషన్ రావుల గురించి ప్రస్తావిస్తున్నారని, వారికి ఈ స్థలంతో వివాదంతో, ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. తన వద్ద స్థలానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు ఉన్నాయని, మున్సిపల్ కార్పొరేషన్ లో టాక్స్ సైతం చెల్లిస్తున్నానని, ఎవరు ఎప్పుడు అడిగినా అన్ని వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకుడు తెలంగాణ శంకర్ పాల్గొన్నారు.

## ముగిసిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సీఎం కప్ క్రీడ పోటీలు




### విజేతలకు బహుమతులు అందజేసిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, డివైఎస్ఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. నగరంలో నిర్వహించిన సీఎం కప్ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శంకర్, జిల్లా యువజన, క్రీడల అధికారి ముత్తన్న ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ శంకర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో సీఎం కప్ పోటీలు నిర్వహించామని, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారని అన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్బాల్, యోగ, అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నార్త్, నిజామాబాద్ ఎంఈఓ సాయి రెడ్డి, ఆర్ వి జి గౌడ్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, మీసాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.







## రేపు కల్లెడలో జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న జిల్లా స్థాయి బాలుర జిల్లా జట్టు ఎంపిక నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగ మోహన్ చక్రవర్తి, పింజ సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 14న కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో జిల్లా సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ జరుగుతుంది అన్నారు. ఈ ప్రక్రియలో ఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో జనవరి 2025 హైదరాబాదులో నిర్వహించబోయే 2వ ఆల్ ఇండియా ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ పోటీలకు పంపుతామన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2010 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఎంపికల్లో పాల్గొనేవారు తమ జనన ధ్రువీకరణ పత్రంతో ఈనెల 14న ఉదయం 10 గంటలకు కల్లెడ జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్ కు రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 9642535535,9440441757 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

TIMES OF VARTHA (13-12-2024)MAD_times of varha main (13-2).qxd 12/13/2024 7:23 AM Page 4



# జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో డిసెంబర్ 15, 16న జరుగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ప్రకటనలో సూచించారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఏఆర్ ఏసిపి సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్ గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టిక్కెట్ పై గత 3 నెలల లోపు దిగిన ఫొటో అతికించాలని, హాల్ టిక్కెట్ ఏ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టిక్కెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్ పోస్ట్ సైజ్ ఫొటోలు తీసుకొని, గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించుకొని వెబ్సైట్లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్ కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను నిర్ధారించుకోవాలని, పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓఎంఆర్ విధానంతో జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓఎంఆర్ షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి, పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చునని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

## రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడల వల్ల మానసిక ప్రశాంతతో పాటు శారీరక దారుఢ్యంఏర్పడుతుందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసులబాలరాజుఅన్నారు. గురువారం వర్ని మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికిదీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, కామారెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, నాయకులు నేమాని వీరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, బారి ,నారెడ్ల సాయిలు, కిషన్నంషోద్దీన్, మారుతీసెట్ , సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో డిసెంబర్ 15, 16న జరగనున్న గ్రూప్-2 పరీక్షలను అధికారులు సమన్వయంతో కృషి చేసి, ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ సూచించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త దేవేందర్, అదనపు డిసిపి రాజులతో కలిసి పరీక్షల సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సన్నాహక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ మాట్లాడుతూ, జిల్లాలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో కార్యకలాపాలను సిసి కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుందని, ఉదయం పరీక్షకు 9.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, అనంతరం ఎవరిని అనుమతించమని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, షూలు అనుమతించకూడదని, ఆర్టిసి అధికారులు పరీక్ష సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని, పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర వైద్య చికిత్స కోసం ఆశా కార్యకర్తలను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, వెలుతురు సరిపడా ఉండేలా చూడాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, బందోబస్తు నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మ్డ్ పోలీస్ అధికారులను కేటాయించాలని, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక ఎస్ఐ, ఒక మహిళా పోలీస్ అధికారిని కేటాయించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుల్ని కలిసిన బాన్సువాడ నియోజకవర్గం నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా మంత్రి అంజవ్వ గణేష్కి నూతనంగా నియమించడానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ని తన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన మాజీశాసనసభ్యులు,బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యమంచిలి శ్రీనివాస్ రావు , గిరిజన విభాగం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్ సింగ్ రాథోడ్ , బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంత్రి గణేష్ , మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కర్ రెడ్డి , కమ్మ సత్యనారాయణ , అంజద్ ఖాన్ , బాన్సువాడ మండల యువ నాయకులు భాను కలిసి వారికి బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# మాల సంఘం తెలంగాణ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ అందుకున్న అయ్యాల సంతోష్ కుమార్..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ లో గల రిజిస్టర్ ఆఫీస్ నందు మాల సంఘం తెలంగాణ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ను ఆ సంఘం రాష్ట్ర నాయకులు అయ్యాల సంతోష్ కుమార్ గురువారం అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణా వ్యాప్తంగా ప్రతి జిల్లాలో, మండలం, గ్రామంలో మాల సంఘం ఏర్పాటు చేయడం, మాలల హక్కుల కోసం, మాలలు చైతన్య చేయడం, ఎస్సీ ఎస్టీ కేసులపై పోరాటం చేయడం, బాల్య వివాహాలు నిర్మూలించడం తదితర అంశాలపై మాల సంఘం పనిచేస్తుందని, మాలలకు ప్రత్యేకంగా సంఘం లేకపోవడం వల్లనే చైతన్యం లేకవెనకబడ్డారని, ఇప్పటినుండైనా మాలల అందరు ఒక్కతాటిపైకి వచ్చి మాలల కోసం పోరాటంచేసేవిధంగాకృషిచేయాలనీ అన్నారు. ఆయన వెంట మాల సంఘం తెలంగాణ ప్రతినిధులు, తదితరులున్నారు.

# ఇబ్రహీంపేట్‌లో అంబేద్కర్ విగ్రహ భూమి పూజ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్ వాడ మండలం లోని ఇబ్రహీంపేట్ గ్రామంలో గురువారం నూతనంగా ప్రతిష్టిస్తున్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉద్దెర కళావతి హనుమాన్లు ,అంబేద్కర్ సంఘం గ్రామ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు కలిసి జాగాను పరిశీలించి, బస్టాండ్ పక్కన గల స్థలంలో నూతన అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ చేశారు. అనంతరం బాన్స్ వాడ డివిజన్ అంబేద్కర్ సంగం నాయకులు, ఇబ్రహీంపేట్ మాల కులస్తులతో సమావేశం నిర్వహించినఅల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసింహులు అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి అనంతరం భూమి పూజ చేసిన స్థలాన్ని పరిశీలించి అంబేద్కర్ కు పూలమాలవేసి ఆ మహనీయుని స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో బాన్సువాడడివిజన్అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, కొత్త బాద్ మాజీ సర్పంచ్ బేగరి సాయిలు, దేశాయ్ పేట్ అంబేద్కర్సంఘంఅధ్యక్షులు న్యాలకంటి గంగాధర్, ఇబ్రహీంపేట్ అంబేద్కర్స ంఘంపెద్దలు మాధరి శివయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఇసుక డంపులు స్వాధీనం చేసుకున్న తాసిల్దార్ మల్లేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్, కొడచర్ల, సుంకిని మంజీర ప్రాంతం నుంచి రాత్రి వేళలో అక్రమంగా ఇసుక తరలించి రహస్య ప్రాంతంలో డంపు చేసి రాత్రి వేళలో టిప్పర్లలో నింపి హైదరాబాద్, నిజామాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తున్నారని వివిధ పత్రికల్లో ప్రచరించడంతో. పోతంగల్ తాసిల్దార్ మల్లేశం స్పందించారు. గురువారం ఉదయము 11-00 గంటలకు పోతంగల్ రెండవ బ్రిడ్జ్ నుండి ఇసుక క్వారీకి వెళ్ళే దారిలో అక్రమముగా నిలువ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను గుర్తించి సీజ్ చేసి ప్రభుత్వము వారి ఆదీనములోకి తీసుకున్నాము. ఇట్టి సీజ్ చేసిన ఇసుకను ఇండ్లు కట్టుకునే వారుగాని, ప్రభుత్వ పనులు చేయువారు గాని డి డీలు కట్టినట్లు అయితే వారికి వేబిల్లు లు ఇచ్చి అనుమతి ఇస్తాము. ఇసుకహాౌవసరము ఉన్న వారు డీడీలు లు కట్టగలరు అని ప్రజలకు తెలియజేయనైనది.హాౌనుమతులు లేకుండా ఇసుకను డంపు చేసినాగాని, అక్రమముగా ఇసుక రవాణా చేసినాగాని ట్రాక్టర్ ల పై, యాజమనులపై కేసులు పెట్టి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది అధికారులు, తదితరులు, ఉన్నారు.

# నేటి నుంచి నిజం సాగర్ నీరు విడుదల..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రబి పంట సాగు కోసం నేటి నుంచి నిజాంసాగర్ నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ ఈ శివకుమార్ తెలిపారు. మొత్తం 6 విడతల్లో 10.30 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. 15 రోజులపాటు నీటి విడుదల కొనసాగుతుందని, మరో పదిహేను రోజులునిలిపివేస్తామని తెలిపారు. ఏప్రిల్రెండవ వారంవరకు నీటి విడుదలకొనసాగుతుందన్నారు. ఈసదవకాశాన్నినిజంసాగర్ఆయకట్టురైతులుసద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బాన్సువాడ బిజెపిలో ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ చేరిక..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తొండ గ్రామ నివాసి ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ గురువారం బిజెపి జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణాకర బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది నూతనంగా పార్టీలో చేరిన ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ కు బిజెపి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాన్సువాడ నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# నేడే నిజం సాగర్ నీటి విడుదలకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ నీటిని విడుదల చేయడానికి శుక్రవారం రోజున ఉదయం 9. 30 గంటలకి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జుక్కల్ నియోజకవర్గ శాసనసభసభ్యులు తోటలక్ష్మీ కాంతరావులు జాంసాగర్ మండలం గోర్గల్ గేటు వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ లో దిగనున్నారు, అక్కడి నుండి రోడ్డు మార్గంలో కాన్వాయ్ తో పాటు హేడ్స్ లూస్ ప్రధాన కాలువ గేట్లు వదలడం జరుగుతుంది. అందుకని నిజాంసాగర్ , మహమ్మద్ నగర్ మండలాల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా నిజం సాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024


## మెడికల్ కార్డు పొందేందుకు మరొక్క అవకాశం

### సిపిఆర్ఎంఎస్ (ఎన్ఐ) బోర్డు సమావేశంలో నిర్ణయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బొగ్గు గని కార్మికులు పదవి విరమణ పొందిన తర్వాత వైద్య సౌకర్యం కోసం ఇస్తున్న మెడికల్ కార్డు పొందడానికి మరొక్క అవకాశం కల్పిస్తూ కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిట్కైర్మెంట్ మెడికల్ స్కీం (ఎన్ఈ) సమావేశంలో నిర్ణయం జరిగింది. సోమవారం రాయపూర్ లో జరిగిన ఆరవ బోర్డు సమావేశంలో దీనితోపాటు మరో 12 అంశాల పైచర్చ జరిగింది. అందులో ముఖ్యంగా ఇంతవరకు మెడికల్ కార్డు పొందని రిటైర్మెంట్ అయిన బొగ్గు గని కార్మికులు మెడికల్ కార్డు పొందుటకు మరొక అవకాశాన్ని మార్చి 31,2025 వరకు 60 వేల రూపాయల కాంట్రిబ్యూషన్ తో ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా మెడికల్ కార్డు ఉన్న సభ్యులు రీ-ఇంబర్స్ మెంట్ క్రింద పెట్టుకున్న బిల్లులను 45 రోజులలోపు చెల్లించాలని సైతం నిర్ణయం తీసుకున్నారు. ఈ స్కీము కలిగి ఉన్న సభ్యులు ఎవరైనా, ఈ స్కీము నుండి వైదొలగాలనుకుంటే వారికి కొన్ని షరతులతో అవకాశాన్ని ఇవ్వాలని సైతం సమావేశంలో నిర్ణయించారు. ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లెఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు ఈమెయిల్ ద్వారా సైతం అంగీకరించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్ ఇండియా దాని అనుబంధ బొగ్గు కంపెనీలు, సింగరేణి యాజమాన్యం ప్రతినిధులు పాల్గొనగా, నాలుగు జాతీయ కార్మిక సంఘాలైన బిఎంఎస్, సిఐటియు, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్లర్లు జరిగే సమయంలో వజ్రాయుధంగా వజ్రవాహనం






### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పోలీస్ వజ్ర వాహనం ప్రధానంగా తీవ్రమైన అల్లర్లు చోటుచేసుకున్న సమయంలో అల్లరి మూకలను చెదరగొట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని పోలీసులకు వజ్రాయుధంలా ఉపయోగపడుతుంది అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి తెలిపారు. గురువారం నూతన సాయుధ దళ (ఏఆర్) కానిస్టేబుల్ లకు రామగుండం కమీషనరేట్ హెడ్ క్వార్టర్లో ఏఆర్ పోలీసు విధులలో భాగంగా అల్లర్ల సమయంలో ఉపయోగించే పోలీస్ వజ్ర వాహనం గురించి అవగాహనా కల్పించారు. అల్లర్లు జరిగే సమయంలో స్మోక్, స్టన్ గ్రైనేడ్ (భారీ శబ్దంతో కూడిన) సెల్స్ ఏవిదంగా ఫైర్ చేయాలనీ స్వయంగా ఫైర్ చేసి, వివరించారు. ఈ సందర్భంగా సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, అల్లరి మూకలను చెదరగొట్టేందుకు ఒకేసారి ఈ వజ్రా వాహనంతో ఏడు సెల్స్ ఉపయోగించి, ఫైర్ చేసి పరిస్థితిని చక్క దిద్దడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శాంతి భద్రతల విధుల్లో ఉన్న పోలీసుల భద్రత దృష్ట్యా ఈ వాహనానికి చుట్టూ, ఇనుప జల్లేడ ఉంటుందని తెలిపారు. ఎక్కువగా ఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో పోలీసులు అల్లర్లను కట్టడి చేసేందుకు ఈ వాహనంలో 12 మంది సిబ్బంది సైతం ప్రయాణించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ లు పాల్గొన్నారు.

## తుల్జా భవాని చెక్క, గానుగ నూనెలు, ఆర్గానిక్స్ షాప్ ప్రారంభోత్సవం

### పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న




టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్లో మెడిప్లేస్ ఎదురుగా కళాంజలి కాంప్లెక్స్ లో తుల్జా భవాని చెక్క గానుగ నూనెలు మరియు ఆర్గానిక్స్ షాప్ మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితంలో వ్యాయామం, క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి రోజు వ్యాయామం, క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని, క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జె ప్రసాదో కలిసి హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని, ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలలో క్రీడల కోటాలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. క్రీడల వల్ల శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని, కలిసి పని చేయడం, గెలుపుఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం అలవాటు అవుతుందని, ఆటలు ఆడటం వలన చదువులో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకుని పట్టుదలతో సాధించవచ్చునని తెలిపారు. మానవ జీవితంలో క్రీడలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని, ప్రతి రోజు కనీసం 30 నిమిషాలకు తగ్గకుండా వ్యాయామం చేయాలని, ఆటలు ఆడాలని, ఈ చర్యలతో దైనందిన జీవితంలో ఎన్నో ఆరోగ్యరమైన మార్పులు కలిగిస్తాయని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యలో రాణించేలా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని, విద్యార్థులు క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతితో పాటు సంబంధిత అంశాలపై చర్చించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆత్మలింగంను కలిసిన దయాకర్ రాజు

### శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ ఆత్మలింగంను సన్మానించిన మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

శంకర్‌పల్లి మాజీ సర్పంచ్ సాత ఆత్మలింగం ను గురువారం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి ఆయనను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా దయాకర్ రాజు మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కొరకు ఆత్మలింగం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సమాజ శ్రేయస్సు కొరకు మాజీ సర్పంచ్ మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని దయాకర్ రాజు స్వామి శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివుడిని కోరుకున్నారు. ఆత్మలింగం అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. పలువురు దాతలు కూడా ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మాజీ సర్పంచ్ కోరారు. అనంతరం స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి, తీర్థ ప్రసాదాలను చైర్మన్.. మాజీ సర్పంచ్ కు అందజేశారు.

## నర్రి స్వామి కుమారుడి జన్మదిన వేడుకలు




టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ సామాజిక చైతన్య యొక్క కార్యకర్తలు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు ద్వారా అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి -పుష్పలత దంపతుల కుమారుడు నర్రి రుద్వేద్ మొట్టమొదటి జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహించారు ఈ మధ్య కాలంలోనే రాష్ట్ర అధ్యక్షులు నర్రి స్వామి కుర్మ అమ్మ స్వర్గస్తులవడంతో మొదటి పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించకుండా నిడారంపరంగా నిర్వహించారు అనేకమంది బంధువులు సామాజిక కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల మాజీ ఎంపీటీసీ సభ్యులు నర్రి భగవంతయ్య- క్రీస్తు శేషులు నర్రి పున్నమ్మ, నర్రి నర్సింహ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆది అందాలు ,జ్యోతి, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముషం చంద్రశేఖర్, చర్లపల్లి కురుమ సంఘం డివిజన్ అధ్యక్షుడు తైదల మల్లేష్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు మజ్జిగ కృష్ణ, అనిమల్ల శ్రీరామ్, నక్కరాజు అనేకమంది సామాజిక కార్యకర్తలు అందరూ పాల్గొని నర్రి రుధ్వేద్ కి కుశుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా లో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో కంచరకుంట్ల కాలనీలో వెంకట్ రెడ్డి గురుస్వామి మరియు వారి కుమారుడు కంచరకుంట్ల రామిరెడ్డి స్వామి వారి స్వగృహంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృతాభిషేకము సహస్రనామ స్తోత్రం అయ్యప్ప స్వామి అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో గురు స్వాములు తూర్పాటి శంకర్ గురు స్వామి కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, నామిరెడ్డి ధర్మారెడ్డి స్వామి, మరియు చౌటుప్పల పట్టణ స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనా రెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, ముగుదాల రమేష్ గౌడ్, గూడూరు జయపాల్ రెడ్డి, పెద్ద గౌని రమేష్ గౌడ్, చౌటుప్పల్ పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వామి బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ. అయ్యప్ప భక్తులందరూ ఈ యొక్క దీక్ష కాలంలో స్వాములు చెప్పిన విధంగా దీక్షా నియమాలు పాటించి శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకోవాలని గురుస్వామి దారిలో నడిచి క్రమశిక్షణతో కూడిన భక్తులుగా మేలుగాలని కోరారు .

## నారాయణపురం ఎస్ఐ జగన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతీది గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండల కేంద్రంలో వాహనదారులు అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఎస్ ఐ జగన్ ఆధ్వర్యంలో వాహనాల ముమ్మర తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్లో పాత కార్మికులనే కొనసాగించాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్వో వాటర్ ప్లాంట్ టెండర్ పిలిచి, పాత కార్మికులనే కొనసాగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం యూనియన్ ఆధ్వర్యంలో జిల్లాలోని శ్రీరాంపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో పర్మినెంట్ కార్మికులకు, అధికారులకు శుద్ధమైన మంచినీటిని అందించాలనే లక్ష్యంతో కృష్ణ కాలనీ, నస్పూర్ ఏరియాలలో మూడు ఆర్వో వాటర్ ప్లాంట్లను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో వాటర్ సప్లై గా పనిచేయడానికి టెండర్ తో కాంట్రాక్ట్ కార్మికులను తీసుకోవడం జరిగిందన్నారు. కాగా ఆ టెండర్ గడువు ముగిసి 7 నెలలు అవుతున్న ఇప్పటివరకు కొత్త టెండర్ ను పిలవకుండా, పాత కార్మికులు పని కల్పించకపోగా, సివిల్ విభాగం నుండి కాంట్రాక్ట్ కార్మికులను తీసుకొచ్చి, పనిచేయించడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. తోటి కార్మికుల పొట్టలు కొడుతూ, వారు చేయాల్సిన పనిని కాకుండా వేరే సెక్షన్ నుండి తీసుకువచ్చి, సివిల్ అధికారులు సివిల్ కార్మికులతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. సివిల్ కార్మికులతో ఆర్వో ప్లాంట్ లో పని చేయించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరూ బాధ్యత వహిస్తారని, ఇలాంటి చర్యలు చేస్తున్న సంబంధిత అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే ఏరియా సివిల్ డివైజిఎం స్పందించి, ఆర్వో ప్లాంట్ టెండర్ ని పిలిచి, పాత కార్మికులతోనే విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ కార్మికులతో పనులు చేయిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకొని, కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ సహాయ కార్యదర్శి కాసీపేట రాజేశం, సురేష్, రాజు, వెంకటేష్, సత్యనారాయణ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024
6

# కళ్ళుండి చూడలేని కబోది కేటీఆర్

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ఏడాది పాలనలో విజయవంతంగా ముందుకెళుతున్న తరుణంలో ఓర్వలేకనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాహుల్ గాంధీకి లేఖ రాశాడని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. కళ్లుండి చూడలేని కబోది కేటీఆర్ అని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి రూ.2500 పథకం తప్ప మిగతా 5 గ్యారెంటీలు అమలు కావడం లేదని కేటీఆర్, రాహుల్ గాంధీకి లేఖ ఎలా రాస్తారని సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు. ఈ విషయాన్ని కేటీఆర్ నిరూపించగలరా....? ఉచిత బస్సు ప్రయాణంలో 80 కోట్ల మంది మహిళలు లబ్ది పొందలేదని నిరూపించగలవా....?ఉచిత విద్యుత్తు కింద 50 లక్షల మంది గృహిణులు లబ్ది పొందలేని నిరూపించగలవా..? కేటీఆర్ అని ఆయన సవాల్ విసిరారు. అదేవిధంగా 26 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని చెప్పే దమ్ముందా...? రైతు భరోసా కింద రూ.7600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయలేదని చెప్పగలవా కేటీఆర్ అని బండి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం రూ.14000 కోట్లు ఖర్చు చేస్తే, సీఎం రేవంత్ రెడ్డి రూ.26,800 కోట్లు ఖర్చు చేశారన్నారు. అయినా అబద్దాలతో అందరిని తప్పుదోవ పట్టించడం కేటీఆర్ దొరహంకారానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర సంక్షేమం మరిచి, రాద్ధాంతం చేస్తున్న కేసీఆర్ ఖబడ్దార్ అని హెచ్చరించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల గురించి కేటీఆర్ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నదని ఎద్దేవా చేశారు. తెలంగాణాలో ఫిరాయింపులకు పితామహుడే కేసీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పట్ల కేటీఆర్ అవహేళనగా మాట్లాడటాన్ని బండి తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ భాష మార్చుకపోతే న్యాయపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

## సీఎం కప్ లో సత్తా చాటిన ఎంజేపీ ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు



టైమ్స్ ఆఫ్ వార్త - ఐనవోలు



తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో ఎంజేపీ ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు సత్తా చాటారు. ఐనవోలు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడల్లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కబడ్డీ సీనియర్స్, ఖో-ఖో సీనియర్స్, వాలీబాల్ అండర్ 18 విభాగాలలో మండలంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల క్రీడాకారులు పాల్గొని కబడ్డీప్రథమ స్థానం, ఖో -ఖో లో ప్రథమ స్థానం, వాలీబాల్ లో ద్వితీయ స్థానం సాధించారు. అనంతరం ఎంఈఓ ఆనందం, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాస్ క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. మహాత్మ జ్యోతిబాపూలే ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. దీనికి గాను మండల స్థాయి సీఎం కప్ నిర్వహించిన మండల అధికారుల అందరికి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. వర్ధన్నపేట మండలం లోని ఇల్లంద గ్రామానికి చెందిన జెట్టబోయిన వెంకటయ్య(65) తాపీ మేస్త్రి (మత్స్యకారుడు) ఆర్థిక ఇబ్బందులతో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ఒడిగట్టాడు. దీంతో వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వర్ధన్నపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సను అందించారు. ఇంకా మెరుగైన చికిత్స అందించడం కోసం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గ్రామీణ ప్రాంత యువత, విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని చాటాలి

**ఇల్లందలో ముగిసిన సీఎం కప్ క్రీడలు**

టైమ్స్ ఆఫ్ వార్త - వర్ధన్నపేట




గామీణ ప్రాంత విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకొని, క్రీడల్లో తమ నైపుణ్యాన్ని చాటుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఏడీ వెటర్నటి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలను గురువారం పర్యవేక్షించిన అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ క్రీడల్లో మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, విద్యార్థులకు బహుమతులు, టీ షర్ట్ లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటరమణ, పాక్స్ ఛైర్మెన్ కౌడగాని రాజేష్ ఖన్నా, ప్రముఖులు, దాతలు అబ్బిడి రాజిరెడ్డి, ఎద్దు సత్యరాయణ, పోశాల వెంకటేశ్వర్లు, ఏరుకొండ వేణుగోపాల్ రావు, తూల్ల కుమారస్వామి, పెంచాల కుమారస్వామి, వజ్రోత్సవ కమిటీ సభ్యులు మోడెం కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఘనంగా 24వ అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నియోజకవర్గం ఫతేనగర్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి నగరేశ్వర అయ్యప్ప దేవస్థానం నందు 24వ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం గురువారం నాడు కన్నుల పండు గగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి భజన కార్రమంలో పెద్ద సంఖ్యలో స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి మహామంత్ర పారాయణం ఆలపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శివపురం రామ యోగి, మన్నెం నాగేందర్, రమణ గురుస్వామి, మూర్తి గురుస్వామి, ఉపేందర్ గురుస్వామి, ఆర్.కె గురుస్వామి, వాసు స్వామి, చిన్న స్వామి, సంతోష్ స్వామి, నాగరాజు స్వామి, సుబ్బయ్య స్వామి, సత్యం స్వామి, సోమేశ్ స్వామి, ఏడుకొండలు స్వామి, నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు..

## టిఆర్వికెఎస్ హెచ్ 58లో చేరిన విద్యుత్ కార్మిక సంఘం నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 లో గురువారం 327 యూనియన్ కు చెందిన పలువురు యూనియన్ నేతలు చేరారు. గురువారం హైదరాబాద్ లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కోడూరు ప్రకాష్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ ఆధ్వర్యంలో మంచిర్యాల డివిజన్ కు చెందిన 327 యూనియన్ నేతలు యూనియన్ లో చేరగా, వారికి యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, యూనియన్ సీనియర్ అడిషనల్ కార్యదర్శి గోపాల్ రావు ఆధ్వర్యంలో యూనియన్ మంచిర్యాల సర్కిల్ కార్యదర్శి ముష్క నరసయ్య, సర్కిల్ కోశాధికారి సుధాకర్, మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు కొదురుపాక శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో 327 యూనియన్ చెందిన కొంక శ్రీనివాస్, సిహెచ్ లక్ష్మణ్, బి దామోదరరాజు మరికొంతమంది హెచ్-58 లో చేరారని తెలిపారు. ప్రతి కార్మికుడి పక్షాన ఉ ఒదన్న నమ్మకంతో యూనియన్ ప్రతి కార్మికుడి శ్రేయస్సు కోరుతుందని, యూనియన్ కార్మిక పక్షపాతి అని అన్నారు. యూనియన్ లో చేరిన ప్రతి ఒక్కరికి యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెంటు రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఏరియా స్టోర్స్ నూతన డిజిఎంను సన్మానించిన ఏఐటియుసి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా స్టోర్స్ నూతన డివైజిఎం గా బాధ్యతలు చేపట్టిన సురేష్ బాబు ను గురువారం ఏరియా స్టోర్స్ లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్టోర్స్ లో నెలకొన్న పలు సమస్యలను ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, బ్రాంచ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గోవిందుల రమేష్, పిట్ కార్యదర్శులు కొత్తపల్లి శ్రీనివాస్, సిహెచ్చి శర్మ, నాయకులు, శ్రీలత, ఓదమ్మ, స్రవంతి, అనూష లు పాల్గొన్నారు.

# భువనగిరి ఖిల్లా పై శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పునం ప్రతిష్ట




శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు.

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో చారిత్రాత్మక శ్రీసీతారామాంజనేయ స్వామి సహిత సంతోషి మాత దేవాలయంలోని ఖిల్లా నందు నూతనంగా ఆంజనేయస్వామి విగ్రహ పునం ప్రతిష్ట ఆలయ పున:యంత్ర, విగ్రహ, శిఖర, ధ్వజ పరివార దేవత ప్రతిష్ట కార్యక్రమం గురువారం మధ్యాహ్నం నిర్వహించబడింది. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారి గుడి అర్చకులు ఎమ్మెల్యే కొమ్ము అనిల్ కుమార్ రెడ్డికి తిలకందిద్ది ఆశీర్వదించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా పూజారులు నిర్వహించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
12-12-2024



## అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌లకు రిటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి

**అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్‌ల సమస్యలను పరిష్కరించాలి లేకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం**

**సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజవర్గం బాలానగర్ కూకట్పల్లి మండల నుండి అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్(ఇందిరాపార్క్) ధర్నా కు కదిలిన కుత్బుల్లాపూర్ ప్రాజెక్టు లోని హస్మాత్ పేట, ఎర్రగడ్డ, మూసాపేట, పార్వతినగర్, హైదరాబాద్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ లు ఇందిరాపార్క్ వెళ్ళడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి లు పాల్గొని వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ టీచర్స్ కీ 18000, హెల్పర్స్ లకు 12000 వెంటనే ఇవ్వాలని, 11నెలల పెడింగ్ అద్దెల కిరాయి లు కూరగాయల బిల్లులు వెంటనే ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు. అధికారుల వేదింపులు రోజు రోజు కు ఎక్కువ అవుతున్నాయి అని అన్నారు మానసిక ఒత్తిడి తో ఇప్పటికే ఒక్కరు చనిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల సమస్యలను పారిష్కరించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి ఇస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వసంత లక్ష్మి, సారిక, శ్వేతా,రజిత, హేమాల, రమ, ఉమ,సంగీత, శశికళ, శారదా, పద్మ,షాలిని, కృప రాణి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు...

## జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో ప్రధమ స్థానం సాధించిన హ్యాండ్ బాల్ మెన్, ఖో ఖో మెన్ జట్ల

**అభినందించిన ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాల కిష్టారెడ్డి.**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జె ఎన్ టి యూ హెచ్ హ్యాండ్ బాల్ మెన్ టీం అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఇంటర్ ఇంజనీరింగ్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం జరిగింది.అలాగే శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ నేషనల్ లెవెల్ ఖో ఖో ఛాంపియన్ షిప్ లో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం జరిగింది .ప్రథమ స్థానంలో సాధించిన ఈ రెండు జట్లను ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ రెక్టార్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రావు, సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ పాల్గొనడం జరిగింది.గెలుపొందిన క్రీడాకారులను ఉద్దేశించి ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తానని అన్ని విషయాలలో మీకు సహకరిస్తానని మీరు జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో జెఎన్ టి యూ యూనివర్సిటీ కి పథకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచనలు చేయడం జరిగింది.

## కూకట్‌పల్లి పాపారాయుడు నగర్‌లో స్వరుచి రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పాపారాయుడు నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు స్వరుచి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులకు సరసమైన ధరలకు స్వచ్ఛమైన, నాణ్యతా ప్రమాణాల తో రుచి తో కూడిన వంటకాలను అందించాలని, ఎమ్మెల్యే కృష్ణా రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించి, వ్యాపారం లో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హోటల్ నిర్వాహకులు ప్రారంభోత్సవ ఆఫర్ గా 25 రూ! వినియోగదారుల కోసం కేటాయించి నట్లు తెలియజేసారు . ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మా రెడ్డి, కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు...

# 59 ఉప కులాలు అభివృద్ధికి చర్యలు చేపట్టాలి

**యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్**

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



యస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ విచారణ తో 59 యస్సీ ఉప కులాల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని యం జె ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పల్లెల లక్ష్మణ్ అన్నారు. గురువారం యస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్ కు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం సమర్పించారు అనంతరం ఒక ప్రకటనలో లక్ష్మణ్ పలు విషయాలు వెల్లడించారు రాజ్యాంగ అమలు చేయబడి సుమారు 75 సంవత్సరాల నుంచి నేటి వరకు అనేక అంశాల పట్ల మార్పులు జరిగాయని కేవలం మాదిగ మాదిగ ఉప కులాల జీవన విధానం, విద్యా, వైద్య ఆరోగ్య,ఆర్థిక ,స్థితి గతులు మారడం లేదని కనీస అవసరాలు కూడా తీరటం లేదని కుడు గుడ్డ నీడ తో పాటు ఆర్థిక రాజకీయ రంగాలలో తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు ఇంకా గ్రామాలలో డప్పు కొట్టి చెప్పులు కుట్టి జీవిస్తున్న వారికి ఏ ఒక్క అవకాశం లభించడం లేదని ప్రతి కులానికి సమాన అవకాశాలు దక్కే విధంగా వన్ మెన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గట్టి గుండ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ

**ఉన్నంతలోనే పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందనీయం.. బండి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఉన్నంతలోనే పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందనీయమని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, పేర్కొన్నారు స్థానిక మున్సిపల్ ఉద్యోగి చిరంజీవి ఏర్పాటు చేసిన చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరంజీవి తనయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం బాలాజీ నగర్ లో మహిళా శానిటేషన్ సిబ్బంది 40 మందికి చీరలు పంపిణీ చేశారు అంతకుముందు చిరునవ్వు ఫౌండేషన్ లోగోను రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సాధు ప్రతాపరెడ్డి ,తూము సంతోష్ శివ చౌదరి, రమణ, హరి ప్రసాద్, గోపి ,తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు విద్యార్థులను భావిశాస్త్రవేత్తలుగా ప్రోత్సహించాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా ఆభ్యాసిస్తున్న విద్యార్థులను బావి శాస్త్రవేత్తలుగా అయ్యేందుకు ప్రోత్సహించడమే గాక వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు కోరారు. గురువారం విద్యా జ్యోతి ఉన్నత పాఠశాల, రాయగిరిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డు ప్రదర్శన -2023-24 కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా మార్చేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఎంత ఉపయోగపడుతుంది తెలిపారు. విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలంటే ఉపాధ్యాయులు బోధించే బోధనలు వాస్తవిక దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని బోధించాలన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని



పిల్లలను ప్రోత్సహించడం, వారు బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడం మన అందరి కర్తవ్యం అని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు. వారు ప్రదర్శించిన వాటి గురించి అడిగి తెలుసుకొని. విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థుల్లో శాస్త్రీయ నైపుణ్యం పెంపొందించడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఎన్నో ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకత నైపుణ్యంను పెంపొందించుకోవాలని అలాగే వినూత్నమైన ఆలోచనలతో ప్రతి ఒక్కరు అలోచించి తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని సూచించారు. జిల్లా వైజ్ఞానిక సదస్సులో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగాలని కాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా విద్యార్థులు ముందు ఉండాలన్నారు. సైన్సు ఫెయిర్ లో 95 ఇన్స్పైర్ ప్రాజెక్ట్ లు, 190 బాల వైజ్ఞానిక ప్రాజెక్ట్ లు ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సహాయ సంచాలకులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా సైన్సు అధికారి రాజశేఖర్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.